PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :199 | పేజీలు : 8 | వెల రూ.5 | మంగళవారం 11.08.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh






# వానలు కురవాలని.. మహా వరుణ యాగం

## పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం

- నాగార్జునసాగర్‌లో తెల్లవారుజామున ప్రారంభమైన వరుణ యాగం
- 11 హోమగుండాలు.. 108 మంది రుత్వికులతో వేదోక్త క్రతువులు
- పూర్ణాహుతికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసిన పోలీసులు

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో సోమవారం మహా వరుణ యాగం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య తెల్లవారుజామున 4 గంటలకు యాగ క్రతువును ప్రారంభించారు. యాగం కోసం ప్రత్యేకంగా 11 హోమగుండాలను ఏర్పాటు చేయగా, 108 మంది రుత్వికులు శాస్త్రోక్తంగా యాగాన్ని నిర్వహిస్తున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి పద్మావతి దంపతులు తొలి పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రహదారులు–భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు యాగంలో పాల్గొన్నారు. వ్యవసాయానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే ప్రధాన జలాశయమైన నాగార్జునసాగర్ వద్ద ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించడం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి, అన్ని జలాశయాలు నిండిపోవాలని, రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు అందాలని ప్రభుత్వం ఈ యాగాన్ని నిర్వహిస్తోంది.

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని, ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకోవాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మహా వరుణ యాగం' సోమవారం నాగార్జున సాగర్‌లోని విజయ్‌విహార్ ప్రాంగణంలో వైభవంగా జరిగింది. కృష్ణా, గోదావరి నదులు నిండి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ యాగం నిర్వహించింది. ఈ క్రతువులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీసమేతంగా పాల్గొని, వరుణ దేవుడికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

### 108 మంది రుత్వికులు.. 11 హోమగుండాలు

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పర్యవేక్షణలో 108 మంది వేద పండితులు, 11 హోమగుండాలతో ఈ యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకుముందు సోమవారం తెల్లవారు జామున నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు ఆదిపూజతో యాగ క్రతువును ప్రారంభించారు. ఏకధాటిగా సాగిన వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతితో యాగం ముగిసింది. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### క్లౌడ్ సీడింగ్‌తో సమానంగా 'కరీరీ ఇష్టి' మంత్రాలు!

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న తొలి మహావరుణ యాగం ఇదే కావడం గమనార్హం. ఋగ్వేద కాలం నుంచి వరుణ దేవుడి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. కరువు పరిస్థితులు ఎదురైనప్పుడు రాజులు వరుణ యాగాలు చేసేవారు. ఈ యాగంలో పఠించే వర్ష పాశుపత మంత్రాలు, ముఖ్యంగా 'కరీరీ ఇష్టి' వంటి వైదిక సూక్తాల ఉచ్చారణ ద్వారా వాతావరణంలో సానుకూల మార్పులు వస్తాయని విశ్వసిస్తారు. ఆధునిక కాలంలో కృత్రిమ వర్షాల కోసం చేసే 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియకు, మన వేదాల్లోని ఈ 'కరీరీ ఇష్టి' విధానానికి దగ్గరి పోలికలు ఉన్నాయని పరిశోధకులు చెబుతుండటం విశేషం.

# మనుషులకు 'ఆధార్' లాగే.. భూములకూ 'భూధార్': పొంగులేటి



హనుమకొండ, ఆగస్టు 10 ప్రభాత సూర్యుడుజిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ట్రైబ్యునల్స్ సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం



ఢిల్లీ, ప్రభాత సూర్యుడు విపక్షాల ఆందోళనల నడుమ ట్రైబ్యునల్స్ సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సోమవారం మూజువాణి ఓటుతో బిల్లును సభ ఆమోదించింది. అనంతరం లోక్‌సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు. ట్రైబ్యునళ్ల సారథులు, సభ్యుల అర్హతలు, నియామక ప్రక్రియలో సమర్థత, పారదర్శకతను పెంచి ఏకరూపతను సాధించాలని సుప్రీం కోర్టు గతంలో ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 'ట్రైబ్యునళ్ల సంస్కరణల బిల్లు'ను సిద్ధం చేశారు. 'నేషనల్ ట్రైబ్యునల్ కమిషన్' ఏర్పాటుకు విధివిధానాలను దీనిలో పొందుపరిచారు. ఒక ఛైర్‌పర్సన్, నలుగురు సభ్యులతో ఇది ఏర్పాటవుతుంది. వీరిలో ఇద్దరు న్యాయ రంగం నుంచి, ఇద్దరు సాంకేతిక రంగం నుంచి ఉంటారు. సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తిని గానీ, హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తిని గానీ కమిషన్ సారథిగా నియమిస్తారు.




# మత్స్యకారులకు భరోసా..

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణలోని మత్స్యకారులకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 4.21 లక్షలకుపైగా నమోదిత మత్స్యకారులకు గ్రూప్ ప్రమాద బీమా కల్పించనుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని నమోదిత మత్స్యకారులకు గ్రూప్ ప్రమాద బీమా పథకం అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమం, జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి గురైన మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ గ్రూప్ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయనున్నట్టుగా చెప్పారు. 2026–27 సంవత్సరంలో 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల 4,21,767 మంది నమోదిత మత్స్యకారులు ఈ పథకం పరిధిలోకి వస్తారని మంత్రి వెల్లడించారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.79.96 బీమా ప్రీమియం ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ప్రీమియం




భరిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 21,34,79,673 చెల్లిస్తుందని, తద్వారా అర్హులైన మత్స్యకారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు.

# కారేపల్లిలో కధం తొక్కిన కార్మికులు.

### నేతల అరెస్టుల తో ఉద్రిక్తత.
### కారేపల్లిలో జైల్ భరో విజయవంతం.

సింగరేణి ఆగస్టు 10 ప్రభాత సూర్యుడు . కేంద్రప్రభుత్వ కార్మిక, కర్షక రైతు విధానాలపై నిరసిస్తూ సోమవారం దేశవ్యాప్తంగానిర్వహించిన జైలు భరో కార్యక్రమం కారేపల్లిలో విజయవంతమైంది.



సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు కారేపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో, మానహారం చేపట్టారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి. కారేపల్లి ఎస్సై బైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ను అదుపులోకి తీసుకోని పోలీసు వాహనంలో స్టేషన్ కు తరలిస్తుండగా కార్మికులు వాహనానికి అడ్డుపడ్డారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. వ్యకాస నేతను స్టేషన్ కు తరలించిన అనంతర మిగితానాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ సైతం కార్మిక సంఘంనేతలునిరసన కార్యక్రమాన్ని సాగించారు. ఈసందర్భంగా వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర లు మాట్లాడతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలు, కార్మికులు, రైతులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పేదలకు పని కల్పించే ఉపాధి హామీ గ్యారెంటీ చట్టాన్ని కొనసాగించాలని ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించే రేషన్ షాపులను నిర్వీర్యం చేసి.నిరుపేదలకు 35 కేజీలబియ్యం అందజేసే ఏఏవై కార్డులకు బియ్యం కుదించిందన్నారు ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లతో కార్మికుల శ్రమను దోచుకోవటానికి కార్పొరేట్ సంస్థలకు హక్కు కల్పించారన్నారను. ఇక 12 గంటల పనివిధానం రానుందన్నారు పని భారం తగ్గించి కనీస వేతన చట్టం అమలు చేయాలని.వ్యవసాయ చట్టాలు, విద్యుత్ చట్టాలను తీసుకవస్తుందని దీంతో వ్యవసాయ రంగంలో చిన్న సన్నకారు రైతులపరిస్థితి ప్రశ్నార్థకంగా మారనుందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలపై ప్రజల నిరసన జైల్ భరోతో స్పష్టంగా కనిపిస్తుందన్నారు.




ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కేశగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, పాసిని నాగేశ్వరరావు, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు సురభాక ధనమ్మ, కొండబోయిన ఉమావతి, సీఐటీయు ముక్క సీతారాములు, అజ్మీర శోభన్, సోమందుల నాగమణి, ఎల్లబోయిన రాధ, గుర్రం వెంకటేశ్వర్లు, కేలోత్ రవి, శనగ రాంబాబు, ఆదెర్ల వినయ్, రేగళ్ల మంగయ్య, కరపటి సీతారాములు, కొండల్‌రావు, ఇస్మాయిల్, కళ్యాణి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక హక్కులను కాలరాస్తున్న మోడీ

## ఎస్బిఐ బ్యాంకు ముందు రాస్తారోకో భారీ ప్రదర్శన
## మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్..





దుమ్ముగూడెం ఆగస్టు 10ప్రభాత సూర్యుడు ములకపాడు సెంటర్ నుండి లక్ష్మీ నగరం ఎస్బిఐ బ్యాంక్ వరకు కార్మికులు కర్షకులు న అనంతరం బ్యాంకు ముందు రాస్తారోకో చేస్తున్న క్రమంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తామని బలవంతంగా అక్కడి నుండి లేపే ప్రయత్నం చేస్తే మళ్లీ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ దేశంలోని యావత్ శ్రమజీవుల హక్కులను కాల రాస్తుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు రవికుమార్. సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జxుఖ అఖిల భారత రైతు సంఘం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మూడు సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా ఈరోజు దుమ్ముగూడెం మండల కేంద్రంలో జైల్ బరో కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా యలమంచి సీతారామయ్య భవనం నుండి స్టేట్ బ్యాంకు వరకు ర్యాలీ రాస్తారోకో అనంతరం పోలీస్ స్టేషన్లో అరెస్టు కావడం జరిగినది ఈ సందర్భంగా కొమరం చంటి అధ్యక్షతన జరిగిన సభలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కారం పుల్లయ్య. గిరిజన సంఘం జిల్లా నాయకులు సరియం కోటేశ్వరరావు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్మం చంద్రయ్యలు పాల్గొని ప్రసంగించారు. మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నాడని అందులో భాగంగానే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుకోడులుగా విధించి కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా ఉన్న వేతనాలు తగ్గిస్తూ పని గంటలు పెంచుతూ యజమాని దయాదాక్షణ్యాలకు వదిలేస్తూ కార్మికులను బానిసత్వంలోకి నెట్టే విధంగా కార్మిక చట్టాలు మార్చిందని వారు విమర్శించారు . రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని రైతుల అడుగుతుండగా వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్లకు కట్టబెడుతూ అమెరికా బ్రిటన్ స్వేచ్ఛ న్యూజిలాండ్ కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నదని వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులకు ప్రోత్సహించిందనీ . ఇది మన దేశ రైతులకు నష్టమని అన్నారు .రైతులకు గిట్టుబాటు ధరలతోపాటు పంట రుణాలు సౌకర్యం ప్రకృతి వైపరీత్యాలను నష్టపరిహారం బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి . కార్పోరేట్లకు అనుకూలంగా వి బి జి రాంజీ అనే పథకంలోకి మార్చిందని దీని ఫలితంగా వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోతుందని అన్నారు కార్మిక లేబర్ కోడలు రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలు అమలు చేయాలని కార్మికులకు కనీస వేతన 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని రైతు పంటకు మద్దతు ధర చట్టం చేయాలని ప్రకృతి వైపరీత్యాల జరిగినప్పుడు నష్టపరిహారం బీమా సౌకర్యం కల్పించాలని వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి . మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాలని డిమాండ్స్ పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికులు కర్షకులు కలిసి బహుళ వర్గ పోరాటాలకు సిద్ధమవుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రైతు రాష్ట్ర కమిటీ సభ్యురాలు మర్మం సమ్మక్క , మహిళా సంఘం జిల్లా నాయకురాలు కొర్స చిలకమ్మ, రైతు సంఘం నాయకులు యలమంచి శ్రీనుబాబు, ఎండి బేగ్, అంగన్వాడి కమలాదేవి ,గజలక్ష్మి, కృష్ణవేణి ,జానక, ఆశ వర్కర్స్ శిరోమణి ,భాగ్య, సుజాత నర్సు, గ్రామపంచాయతీ నరేష్ భవాని ,మిడ్ డే మీల్ కుమారి ,సీతమ్మ ,చెల్లెమ్మ, బిల్డింగ్ వర్కర్స్ రాంబాబు, సుధాకర్, అర్జున్ ,హాస్టల్ వర్కర్ సత్యనారాయణ, సమ్మక్క ,ఆటో వర్కర్స్ శ్రీనివాస్, ఎస్ ఎల్ ఎస్ ప్రకాష్ , కాక కృష్ణ, మడకం మహేంద్ర నాథ్, ఇనుగుర్తి రాజేశ్వరి, కల్లూరి శ్రీను, అపక చిన్న రంగయ్య, కోడి వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### – ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జైల్ భరో నిరసన




అబ్దుల్లాపూర్‌మెట్ – ప్రభాత సూర్యుడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐటీయూసీ పిలుపు మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో జైల్ భరో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పూలే--అంబేద్కర్ విగ్రహాల వద్ద ఈ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సరళీకరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం వల్ల కార్మికుల హక్కులకు నష్టం జరుగుతుందని ఆరోపించారు.నాలుగు లేబర్ కోడ్ల అమలుతో 12 గంటల పని విధానం వచ్చే ప్రమాదం ఉందని, ట్రేడ్ యూనియన్ల ఏర్పాటు చేసుకునే అవకాశాలు తగ్గుతాయని, పనికి తగ్గ సమాన వేతనం అందడం లేదని ఆయన విమర్శించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు, విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముత్యాల యాదిరెడ్డి ఆరోపించారు. రైతు వ్యతిరేక చట్టాలతో ఎంతోమంది రైతులు నష్టపోయారని, పోటీ పరీక్షల పేపర్ లీకేజీలతో వేలాది మంది విద్యార్థులు నష్టపోయారని పేర్కొన్నారు.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికుల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్, బీకేసీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు డౌల రాములు, ఆవుల యాదగిరి, ఎం. రాము, తగిలి మధు, వెంకటేష్, నారాయణ, బాల్‌రెడ్డి, సాయిలు, బిచ్చు నాయక్, ఆనంద్, పుల్లయ్య, కుర్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళ టైలరింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం ఆగస్టు 10 ప్రభాత సూర్యుడు.దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, భద్రాద్రి క్రాంతి విలాస్, మండల సమైక్య దుమ్ముగూడెం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన గిరిజన మహిళ టైలరింగ్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గిరిజన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేలా టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

# ఏఐయుకేఎస్, టియుసిఐ ఆధ్వర్యంలో నిరసన.

### క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో “జైల్ భరో” నిరసన విజయవంతం.
### రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నశించాలి.

కారేపల్లి (సింగరేణి) ఆగస్టు 11 ప్రభాత సూర్యుడు.సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ల ఆధ్వర్యంలో కారేపల్లి మండల కేంద్రంలోని సినిమా సెంటర్‌లో “జైల్ భరో” నిరసన కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు.1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోత్ తేజ నాయక్, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ టేకులగూడెం సర్పంచ్ ఉ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, టి యు సి ఐ సంయుక్త మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ సక్రు అధ్యక్షుడు నాగేశ్వరరావు, ధరావత్ సక్రు, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్, ఏఐపికేఎస్




డివిజన్ నాయకులు రావుల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కనీస మద్దతు ధరల ఎం ఎస్ పి గ్యారంటీ చట్టం మరియు సమగ్ర రుణ విమోచన చట్టాలను తక్షణమే తీసుకరావాలి. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ దేశాలతో చేసుకున్న రైతు వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. విద్యుత్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలి. కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేసి, రైతులకు ఉపయోగపడేలా పంటల బీమా పథకాన్ని పునర్నిర్మించాలి. 2013 భూ సేకరణ చట్టం, 2006 అటవీ హక్కుల (పోడు భూముల) చట్టం, మరియు 2011 కౌలుదారుల చట్టాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేసి రైతులకు, ఆదివాసీలకు న్యాయం చేయాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ సామాన్య ప్రజలు, రైతులు, కార్మికుల పొట్ట కొడుతున్నాయని, ఈ రైతు-కార్మిక పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు గుగ్గిల రాము, గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి కిరణ్, గుమ్మడి కళ్యాణ్, ఇతర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కర్రెగుట్టల్లో అభివృద్ధికి కొత్త బాట

### మావోయిస్టు ప్రభావం అంతంతో ప్రశాంత వాతావరణం
### కర్రెగుట్టల్లో శాంతి కపోతాల ఎగరవేతతెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్







ములుగు ఆగస్టు 10 ప్రభాత సూర్యుడు ములుగు జిల్లా వెంకటాపురం మండలలో చతీష్ఘడ్ సరిహద్దుల్లో పామునూర్ లో ఉన్న బేస్ క్యాంప్ కర్రె గుట్టల ప్రాంతాన్ని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సందర్శించారు. కర్రె గుట్టల వైపు అభివృద్ధి పరుగులు పెట్టబోతుందని తెలంగాణ డిజిపి సివి ఆనంద్ తెలిపారు. అనంతరం పామునూరు చలిమెల ,డోలి, తడపాల మీదుగా ఉన్న సుమారు 30 కిలోమీటర్ల రహదారిని పరిశీలించి ఈ యొక్క గ్రామాల మీదుగా తెలంగాణ, చతీష్ ఘడ్ సరిహద్దు లో చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, పోలీస్ ఉన్నతాధికారులతో కలసి శాంతి కాపోతాలను ఎగరవేశారు. అనంతరం అయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ భవిష్యత్తు లో కర్రె గుట్టల



ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి వైపు అడుగులు వేసే దిశగా ప్రణాళిక రోపోందిస్తామని అన్నారు. ఒకప్పుడు మావోయిస్టుల కంచు కోటగా ఉన్న ఈ ప్రాంతం నేడు కనుమరుగువడంతో జనజీవం సంచరించేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. కర్రె గుట్టల్లో రహదారి నిర్మాణం కోసం పోలీస్ శాఖ, రెవిన్యూ, అటవీ శాఖ సంయుక్తంగా పనులు చెప్పారని పేర్కొన్నారు. అనంతరం పాముసూర్ లో నివసిస్తున్న ఆదివాసీలకు నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు.ఆదివాసీలకు పోలీస్ సహకారం పూర్తి స్థాయిలో ఉంటుందని తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాల్లో ఉంటే వెంటనే పోలీసుల ఎదుట లొంగి పోవాలని డిజిపి సివి ఆనంద్ పిలిపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిజిపి, జిల్లా ఎస్పీ రామనాథ్ కేకన్, అటవీ శాఖ, సీఆర్పీ ఎఫ్ అధికారులు, జిల్లా పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

# మాజీ మునిసిపల్ చైర్మన్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇబ్రహీం**



షాద్నగర్ ప్రభాత సూర్యుడు :(ఆగస్టు10) షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇబ్రహీం, ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అగ్గనూరు విశ్వం కు శాలువా కప్పి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎండీ ఇబ్రహీం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

**-- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొండగుర్ల లింగన్న**



జన్నారం, ఆగస్టు 10, ప్రభాత సూర్యుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొండగుర్ల లింగన్న డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం జన్నారం మండలం పొనకల్ గ్రామ బస్టాండ్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమం నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు--2025ను అమలు చేయవద్దని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించరాదని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా కొనసాగించాలని, మహిళా కార్మికుల హక్కులు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్మికుల హక్కులను హరించే విధానాలను ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలను ఎస్సై ఉదయకిరణ్ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, సీనియర్ నాయకుడు కూకటికారు బుచ్చయ్య, మధ్యాహ్న భోజన పథకం సంఘం నాయకులు సేపూరి లక్ష్మి, మంజుల, రాజేశ్వరి, రైతు సంఘం నాయకులు దుర్గం దుర్గప్రసాద్, కోరుట్ల శంకరయ్య, అన్నారపు తిరుపతి, ఒడిపల్లి చంద్రయ్య, ఐద్వా నాయకులు పోతు విజయ, ఒడిపల్లి ప్రమీల, ఆదివాసీ సంఘం నాయకులు ఆత్రం రాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ బరో విజయవంతం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10ప్రభాత సూర్యుడు క్విట్ ఇండియా



స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమం విజయవంతంగా జరిగిందని సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి బస్టాండ్ చౌరస్తా వరకు కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జ్ భూపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలకు, వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎం.ఎస్.పి కి, చట్టబద్రత కల్పించాలని, రైతు రుణమాఫీ చట్టం తీసుకురావాలని కోరారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి 100 రోజుల పని హామీ అక్కడ బందీగా అమలు చేయాలని, ప్రస్తుతం ఉన్న 35 కిలోలు బియ్యాన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, ప్రజలు, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షుడు బాలకిషన్, శ్రీకాంత్, వెలిశాల కృష్ణమాచారి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, చాంద్ పాషా, తిరుపతి, నంది పద్మ, మాట్ల రాజు, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి దారుణ హత్య ఇద్దరు నిందితుల అరెస్ట్

**అక్రమ సంబంధానికి అడ్డు వస్తోందని అత్తను మట్టుబెట్టిన అల్లుడు, ప్రియురాలుమీడియాకు వివరాలను వెల్లడించిన ఏసిపి సారంగపాణి**




మధిర ప్రభాత సూర్యుడుసత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన గుండాల వెంకట నర్సమ్మ (65) హత్య కేసును సత్తుపల్లి పోలీసులు విజయవంతంగా ఛేదించి,ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆదివారం మీడియాకు వైరా ఏసీపీ, కల్లూరు ఇన్‌ఛార్జ్ సారంగపాణి వివరాలను వెల్లడించారు. తుంబూరు గ్రామానికి చెందిన వెదుళ్ల తిరుపతి రావుకు అదే ఊరికి చెందిన పగుట్ల సునీతతో అక్రమ సంబంధం ఉండేది. ఈ విషయం తిరుపతి రావు భార్య మంగమ్మతో పాటు ఆమె తల్లి వెంకట నర్సమ్మకు తెలియడంతో కుటుంబంలో గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో జులై 30న సునీత పనిచేస్తున్న చోటుకు వెళ్లి వెంకట నర్సమ్మ, మంగమ్మలు ఆమెను నిలదీసి తిట్టి కొట్టారు. ఈ అవమానాన్ని తట్టుకోలేక తమ బంధానికి అడ్డుగా ఉన్న వెంకట నర్సమ్మను అంతమొందించాలని తిరుపతి రావు,సునీతలు పథకం పన్నారు. ఆగస్టు 2వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఇంట్లో టీవీ చూస్తున్న వెంకట నర్సమ్మ మెడకు చీర కొంగు బిగించి దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి నారాయణపురం ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఎండుకట్టెలు,చెత్తేసి పెట్రోల్ పోసి తగలబెట్టారు. శవం పూర్తిగా కాలకపోవడంతో మరుసటి రోజు మళ్లీ వచ్చి నిప్పు పెట్టారు. ఆ తర్వాత మిగిలిన శరీర భాగాలను మరోచోటుకు తీసుకెళ్లి పెట్రోల్ పోసి పూర్తిగా కాల్చివేసే యత్నం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించగా, నారాయణపురం–గురుభట్లగూడెం 'ఎక్స్' రోడ్డు వద్ద నమ్మదగిన సమాచారంతో నిందితులు వెదుళ్ల తిరుపతి రావు, పగుట్ల సునీతలను పట్టుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి బైక్, రెండు సెల్‌ఫోన్లు,మృతురాలి పగిలిన ఫోన్, ఖాళీ పెట్రోల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాం" అని తెలిపారు. ఈ కేసు దర్యాప్తును సత్తుపల్లి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.శ్రీహరి నిర్వహించగా, స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవడంలో వైరా ఏసీపీ / కల్లూరు ఇన్‌ఛార్జ్ సారంగపాణి,ఇద్దరు ఎస్ఐలు మరియు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రతిభ కనబరిచారని ఏసీపీ వెల్లడించారు.

# ఘనంగా కట్టమైసమ్మ తల్లికి బోనాలు సంబరాలు

మధిర రూరల్ ఆగస్టు 9 ప్రభాత సూర్యుడుమధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి



ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులందరూ కలిసి కట్ట మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారుప్రతి సంవత్సరం స్విమ్మర్స్ అందరూ కలసి నిర్వహించే బోనాల సంబరాలను ఆదివారం నాడు మధిర చెరువు కట్ట వద్ద అసోసియేషన్ మహిళలు ముందుగా అమ్మవారిని చీర సారేలతొ అలంకరించి బోనం సమర్పించారు తధనంతరం ఆషాడం గోరింటాకు మహిళలు అందరూ అలంకరించుకున్నారుశ్రీనిధి డిగ్రీ కళాశాల వద్ద వెన్యు ఏర్పాటు వేసుకొని 11గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది చిన్నపిల్లలు పెద్దలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన మిరియాల వెంకటరమణ గుప్తా రంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్విమ్మర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ మధిర పట్టణానికి త్వరలో ఇండోర్ స్టేడియం వద్ద స్విమ్మింగ్ పూల్ రాబోతుందని శుభవార్త తెలియజేశారువిచ్చేసిన అతిధులందరికి విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రంగిశెట్టి శ్రీనివాసరావు శీలం శ్రీనివాసరెడ్డి కస్తాల సతీష్ దుర్గాప్రసాద్ జింకల కోటేశ్వరరావు చుక్కా రాంబాబు కొలగాని ప్రసాద్ వెలివేల శ్రీధర్ నోముల మల్లాచారి మేకల ఉపేంద్ర బూస కోటేశ్వరరావు లింగంపల్లి అప్పారావు ఇన్నెల్ రాము గండూరి రాంబాబు పల్లపోతు ప్రసాదరావు జంగా శ్రీనివాస్ రెడ్డి ఉప్పెల సాంబశివారెడ్డి చల్లా సత్యనారాయణ చెరుకూరి కృష్ణారావు జనార్ధన్ వేముల సునీల్ కటికల సీతారాంరెడ్డి ఎర్రమల కోటిరెడ్డి అబ్దుల్ హనీఫ్ షేక్ సుకూర్ మునగాల తిరుపతిరెడ్డి కలర్స్ పాషా తూములూరి రాజా అంకమరావు ఆలా ప్రసాద్ వేముల నవీన్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు కొలగాని శ్రీనివాసరావు వేముల ఆంజనేయులు గొల్లపల్లి శ్రీనివాసచారి ఆదూరి అబ్రహం కంచి పోగు ఆదం టీవీ రెడ్డి లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి జనగాం వెంకన్వేమిరెడ్డి డి రవీందర్ రెడ్డి ఫైర్ పిచ్చిరెడ్డి వీరయ్య చలువాది రాజశేఖర్ చిట్యాల శేషు బంటి భీమవరపు రాజ్ కుమార్ రెడ్డి సముద్రాల ఉపేంద్ర మస్తాన్ రెడ్డి ఊటుకూరు భాస్కరరావు బనిగండ్లపాటి మూర్తి కటకం రాంబాబు జల్లిపల్లి ప్రసాద్ పరమేశ్వరి స్వీట్స్ మురళి షేక్ జానీ చౌదరయ్య పిల్లి నరసింహారావు గుర్రాల జనార్ధన్ రెడ్డి శాఖమూడి బ్రహ్మయ్య వందనపు శ్రీనివాసరావు మడిపల్లి రెడ్డి లింగాల శ్రీను వట్టె సైదులు లింగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నీలం వారి ఓణీల వేడుకకు హాజరైన మున్నూరు కాపు నాయకులు

మధిర ఆగస్టు 9 ప్రభాత సూర్యుడు :మడుపల్లి గ్రామ వాస్తవ్యులు నీలం హనుమయ్య కస్తూరి కుమారులు సంగమేష్ ఆర్తి, రమేష్ అమల, దంపతుల కుమార్తెలు చి"త్రిషిత చి"హర్షిత ల ఓణీల వేడుకలు దెందుకూరులో




గల శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మధిర మున్నూరు కాపు సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మధిర పట్టణ అధ్యక్షులు దేవిశెట్టి కృష్ణ ,రిటైర్డ్ టీచర్ పసుపులేటి సత్యనారాయణ, రావు రంగయ్య ఎక్స్ ఎన్ .పి. టి.సి ఎక్స్ సర్పంచ్ టిడిపి నాయకులు,యకటీల కృష్ణారావు, జున్ను సుదర్శన్, సిధా కృష్ణ ,చెన్నం స్వామి ,రంగశెట్టి చిరంజీవి, 19వ వార్డ్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు , రంగశెట్టి హరికృష్ణ 8వ వార్డ్ కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు ,కోల కొండ, మాజీ కో ఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవ, రామిశెట్టి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ రామిశెట్టి నాగేశ్వరావు, నీలం వెంకటేశ్వర్లు, లంకె మల్ల నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారాములు, వీరంశెట్టి కృష్ణారావు , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలందరికీ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిన

**మత్స్య సహకార సంఘం నూతన కమిటీ చైర్మన్ గంగన మోని సత్యనారాయణ**





ఇబ్రహీంపట్నం 3 ప్రభాత సూర్యుడురంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని రాయపోల్ మత్స్య సహకార సంఘం నూతన చైర్మన్ గా ఎన్నికైన గంగనమోని సత్యనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మత్స్య కార్మికులకు సమస్యలపై నిరంతరం పని చేస్తా అన్న సత్యనారాయణ, లబ్ధిదారులకు చేపలు విక్రయించే వారికి చేపలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని ఈ సందర్భంలో తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి మన చెరువుకు చేప పిల్లల ఎక్కువ తీసుకొచ్చి చెరువు లో వేయించి చేపలు ఎదుగుదలకు పటిష్టంగా ధృడత్వంగా కావడానికి చేపలకు తగిన ఆహారాణి అందిస్తామని ఆయన తెలిపారు. మత్స్యకారులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత తీసుకుంటామని ఆయన అన్నారు. ఉన్నత అధికారులకు గ్రామ మత్స్య కార్మిక సంఘానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నుకోబడ్డ వైస్ చైర్మన్ గా ఆకర్ల శ్రీశైలం,సెక్రటరీగా నీరుడు శ్రీనివాస్,డైరెక్టర్స్ గా ఎన్నికైన వారు పిట్టల శేఖర్, గొడుగు శంకర్,బొద్రమోని సురేందర్,అంకర్ల సతీష్, పొలమోని మహేష్,కానపురం విష్ణు, మత్స్య కార్మికు సంఘం కార్మికులు పాల్గొన్నారు.

# స్టైపెండ్ పెంచాలంటూ ఆయుష్ విద్యార్థుల వంటావార్పు



ఉప్పల్, ఆగస్టు 10ప్రభాత సూర్యుడుస్టైపెండ్ పెంపు డిమాండ్‌తో ఆయుష్ హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులు చేపట్టిన నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరింది. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో సోమవారం రామంతాపూర్‌లోని జేఎస్పీఎస్ ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వద్ద ఆయుష్ హౌస సర్జన్స్--పోస్ట్ గ్రాడ్యుయేట్స్ జేఏసీ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించారు. అల్లోపతి విద్యార్థుల స్టైపెండ్ పెంచి ఆయుష్ విద్యార్థుల విషయంలో వివక్ష చూపడం సరికాదని జేఏసీ ప్రతినిధులు అన్నారు. ఆసుపత్రుల్లో రాత్రింబగళ్లు విధులు నిర్వహిస్తున్న తమకు సమానంగా స్టైపెండ్ పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన జీవన వ్యయంతో ప్రస్తుత స్టైపెండ్ సరిపోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్య పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**– డీఎంహెచ్ఓ కు అరిగెల సన్మానం**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాత సూర్యుడుఇటీవల



నూతనంగా ఆసిఫాబాద్ జిల్లా వైద్యాధికారిగా నాగేంద్ర బాధ్యతలు స్వీకరించిన అనంతరం బిజెపి నాయకులు అరిగెల నాగేశ్వర్ రావు నివాసానికి వచ్చిన డిఎంహెచ్ఓ నాగేంద్రాను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామాలలో జన్మించి, ఇలా ప్రజలకు వైద్య సేవలు చేసి, ఇక్కడే జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని అన్నారు. ఆదివాసి గ్రామాలలో వర్షాకాలం అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్, బాలకృష్ణ, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## బోనాలు స్పెషల్.. డైరెక్టర్ సందీప్ తో అమ్మవారిని దర్శించుకున్న దేవరకొండ బ్రదర్స్!

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను హైదరాబాద్ నగరవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.



ప్రస్తుతం హైదరాబాదులో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం తెలిసిందే. నగరంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని, అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. అటు సామాన్య ప్రజలే కాదు ఇటు పలువురు సెలబ్రిటీలు కూడా తమకు సమీపంలో ఉన్న అమ్మవారి దేవాలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అటు మెగా డాటర్ నిహారిక ఏకంగా బంగారుబోనం ఎత్తి అమ్మవారికి మొక్కు చెల్లించుకుంది. ఇప్పుడు ప్రముఖ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ తో కలిసి దేవరకొండ బ్రదర్స్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విషయంలోకి వెళ్తే.. బోనాల పండుగ సందర్భంగా విజయ్ దేవరకొండ, తన సోదరుడు ఆనంద్ దేవరకొండ , డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ లతో కలిసి హైదరాబాదులోని లాల్ దర్వాజా అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి.. ఆశీర్వాదం తీసుకున్నారు. ఇకపోతే ముగ్గురు కలిసి ఆలయానికి రావడంతో అక్కడి వాతావరణం మరింత సందడిగా మారింది. ఇక విజయ్ దేవరకొండ ఆలయానికి వస్తున్నారన్న విషయం తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. దాంతో అక్కడ వాతావరణం చాలా సందడిగా మారింది. దర్శనం అనంతరం బయటకు వచ్చిన విజయ్ తో ఫోటోలు దిగడానికి , ఆయన ఫోటోలు తీయడానికి అభిమానులు ఎగబడ్డారు. సాధారణంగా హైదరాబాద్ బోనాల పండుగకు చాలా ప్రత్యేకత, ప్రాధాన్యత ఉంటుంది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను హైదరాబాద్ నగరవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ముఖ్యంగా లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయానికి బోనాల సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తూ ఉంటారు. బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని, కోరిన కోరికలు నెరవేర్చుకోవాలని భక్తులు అమ్మవారి ఆలయానికి వస్తూ ఉంటారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి.. తలపై బోనాలను అలంకరించి తీసుకురావడం, పోతు రాజుల విన్యాసాలు, అమ్మవారి నామస్మరణతో.. డప్పు చప్పుళ్ల మధ్య ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపిస్తున్నాయి. అందులో భాగంగానే ఇలాంటి ఈ ప్రత్యేకమైన రోజున విజయ్ దేవరకొండ , ఆనంద్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ కలసి కనిపించడం, అమ్మవారిని దర్శించుకోవడం, అందుకు సంబంధించిన దృశ్యాలు ,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

## సితారా.. నాన్న మొబైల్ తీసుకుని ఆ రాముడు లుక్ లీక్ చేయమ్మా!


"హ్యాపీ బర్త్‌డే నాన్నా.. నువ్వెప్పుడూ నా ఫేవరెట్ పర్సన్‌వే. లవ్ యు ఆల్వేస్" అంటూ సితార తన తండ్రిపై ఉన్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక క్యూట్ ఫోటోను పోస్ట్ చేసింది. సూపర్‌స్టార్ మహేష్ బాబుకు తన గారాలపట్టీ



సితారతో ఉన్న అనుబంధం గురించి చెప్పాల్సిన పనే లేదు. నాన్న కూచీ సితార అంటే గొప్ప ప్రేమాభిమానాలు ఈ తండ్రికి ఉన్నాయి. నేడు (ఆగస్టు9) మహేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమార్తె సితార ఘట్టమనేని సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ప్రత్యేకమైన పోస్ట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. "హ్యాపీ బర్త్‌డే నాన్నా.. నువ్వెప్పుడూ నా ఫేవరెట్ పర్సన్‌వే. లవ్ యు ఆల్వేస్" అంటూ సితార తన తండ్రిపై ఉన్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక క్యూట్ ఫోటోను పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌కు మామ్ నమ్రతా శిరోద్కర్ హెచ్‌డి హార్ట్ ఎమోజీలతో స్పందించగా..అభిమానులు లైక్స్ – కామెంట్లతో హోరెత్తిస్తున్నారు.ఈ బర్త్‌డే పోస్ట్ కి క్షణాల్లో అభిమానుల నుంచి స్పందనలు వచ్చాయి. తండ్రి కూతుళ్ల అనుబంధంపై ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తూ లవ్ హార్ట్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు. కొందరు అభిమానులకు ప్రత్యేకించి మహేష్ ఫిట్‌నెస్ ఎలిమెంట్ విపరీతంగా ఆకర్షించింది. మహేష్ బాబు ఫిట్‌నెస్.. అతడి చేతికి కనిపిస్తున్న నరాలు అభిమానుల దృష్టిని బాగా ఆకర్షించాయి. --ఆ నరాలు ఏంటి అన్నా.. వాట్ ఎ ఫిట్‌నెస్!-- అంటూ ఫ్యాన్స్ కామెంట్ బాక్స్‌లో రచ్చ చేస్తున్నారు. మహేష్ బాబు తన వయస్సు పెరుగుతున్న కొద్దీ మరింత యంగ్‌గా, ఫిట్‌గా తయారవుతున్నారని... ఆయన మేకోవర్ – హ్యాండ్‌సమ్ లుక్స్ చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.సితార పోస్ట్ కింద అభిమానులు క్రియేటివ్‌గా రాసిన కామెంట్లు.. విషెస్ ట్రెండింగ్‌గా మారాయి. ముఖ్యంగా మహేష్ బాబు నటించిన రాజకుమారుడు, మురారి, ఒక్కడు, పోకిరి, దూకుడు, శ్రీమంతుడు, మహర్షి, గుంటూరు కారం నుండి ...ప్రతిష్ఠాత్మక ఎస్ఎస్ఎంబి29 – వారణాసి బ్యాక్‌డ్రాప్ వరకు ఆయన కెరీర్‌లోని ప్రతి సినిమా పేరునూ కలుపుతూ ఒక అభిమాని రాసిన సుదీర్ఘమైన బర్త్‌డే విష్ పోస్ట్‌కే హైలైట్‌గా నిలిచింది. మరికొందరు అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తూ.. --సితారా.. నాన్న మొబైల్ తీసుకుని ఆ రాముడు (ఎస్ఎస్ఎంబి29–రాజమౌళి సినిమా) లుక్ ఫోటోలు ఏవైనా ఉంటే లీక్ చేయమ్మా!-- అంటూ రిక్వెస్ట్‌లు పెడుతున్నారు --బాబులకే బాబు మా మహేష్ బాబు-- అంటూ టాలీవుడ్ ప్రిన్స్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా డిజిటల్ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ రాజమౌళితో అంతర్జాతీయ స్థాయి అడ్వెంచర్ ప్రాజెక్ట్ తో మహేష్ బాబు ఫుల్ బిజీగా ఉన్న సంగతి తలిసిందే. ఈ సమయంలో బర్త్ డే వేడుకలు వేడెక్కిస్తున్నాయి. ఈ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు, సినీ ప్రముఖులు మహేష్ బాబుకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## టికెట్ బుకింగ్స్ లో తగ్గని జోరు.. ఆపేదెవరు అంటూ ఫోజు!

2026 మెగా హీరోలకు బాగా కలిసి వచ్చిందని చెప్పాలి. మెగాస్టార్ చిరంజీవి ఈ ఏడాది ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమా చేసి బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. మెగా హీరోలకు బాగా కలిసి వచ్చిందని చెప్పాలి. మెగాస్టార్ చిరంజీవి ఈ ఏడాది ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమా చేసి బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు.




ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఆ తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రముఖ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో చేసిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. పైగా ఈ సినిమా రూ.90 నుండి రూ.100 కోట్ల లోపు కలెక్షన్లు వసూలు చేసి ప్రేక్షకులను మెప్పించింది. ప్రముఖ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ' పెద్ది' సినిమాతో ఏకంగా రూ.400 కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించారు.. ఇలా మెగా హీరోలు అందరూ ఈ ఏడాది మంచి కలెక్షన్లు అందుకుంటూ దూసుకుపోతుంటే.. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో మెగా హీరో వచ్చి చేరారు. ఆయన ఎవరో కాదు మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్. తన సినీ కెరియర్ లో ప్రస్తుతం హిట్ అనివార్యం కావడంతో జానర్ మార్చి ఇండో కొరియన్ కామెడీ హారర్ థ్రిల్లర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.' కొరియన్ కనకరాజు' అంటూ ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇందులో వరుణ్ తేజ్ యాక్టింగ్ ,సత్య కామెడీ సినిమాకే హైలెట్గా నిలిచాయి. ఆగస్టు ఆరవ తేదీన రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ చిత్రానికి పెయిడ్ ప్రీమియర్ షో వేయగా.. మొదటి షో తోనే మంచి పాజిటివ్ టాక్ లభించింది. పైగా రివ్యూలు కూడా పాజిటివ్ గా రావడం, మౌత్ టాక్ బాగుండడంతో కలెక్షన్లు కూడా బాగానే వస్తున్నాయి. ముఖ్యంగా మొదటి రోజు కంటే రెండవ రోజు ఈ సినిమాకు స్క్రీన్స్ పెరగడంతో వసూలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఇకపోతే విడుదలైన మొదటి రోజు సుమారుగా రూ.8 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్ వసూలు చేసిన ఈ సినిమా.. రెండు రోజుల్లోనే రూ.23.6 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ అందుకుంది. ఇకపోతే ఈ సినిమా ఇప్పుడు ఓవర్సీస్ లో కూడా కాసుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే 250ఖ డాలర్లకు పైగా వసూళ్లు సాధించినట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది.

## 'రామాయణ' సంచలన రిలీజ్.. ఏకంగా 50 వేలకి పైగా స్క్రీన్లలో!?



ఇప్పుడు ఇండియన్ సినిమా నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రపంచ వ్యాప్త రిలీజ్ కి రాబోతున్న అవైటెడ్ చిత్రాల్లో బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి వచ్చిన భారీ చిత్రం 'రామాయణ' కూడా ఒకటి. దర్శకుడు నితీష్ తివారి, రణబీర్ కపూర్, సాయి పల్లవి అలాగే యష్ ల కలయికలో చేసిన ఈ హిస్టారికల్ సినిమా ఇప్పుడిప్పుడే వరల్డ్ వైడ్ ఆడియెన్స్ దగ్గరకి వెళుతుంది.అయితే ఈ సినిమాని వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ముందుకు ఒక సంచలన రిలీజ్ తో తీసుకువస్తున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. దీని ప్రకారం రామాయణ ఏకంగా 50 వేలకి పైగా స్క్రీన్స్ లో విడుదల కానున్నట్టుగా టాక్ వైరల్ గా మారింది. ఇటీవల వచ్చిన ఒడిస్సీ సినిమానే 25 వేలకి పైగా స్క్రీన్స్ లో విడుదల అయ్యింది.అయితే ఇందులో చైనా విడుదల లేదు. కానీ రామాయణ సినిమాకి అవతార్ 2 రేంజ్ విడుదల దక్కడం అనేది చిన్న విషయం కాదు. ఒకవేళ ఇదే టాక్ నిజం అయితే ఇండియన్ సినిమా నుంచి అత్యధిక స్క్రీన్స్ లో విడుదల అయ్యిన మొదటి సినిమాగా నిలుస్తుంది. అయితే దీనికి కారణం ముఖ్యంగా ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సోనీ పిక్చర్స్ అన్నట్టుగా వినిపిస్తుంది.

## 'రాకా' పై నేరుగా బన్నీ నుంచే అప్డేట్!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న అవైటెడ్ చిత్రమే 'రాకా'. దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న ఈ మాసివ్ ప్రాజెక్ట్ గ్రాండ్ లెవెల్లో చిత్రీకరణ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఏదొక అప్డేట్ కావాలని గత కొన్ని రోజులు నుంచి అభిమానులు సోషల్ మీడియాలో తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే లేటెస్ట్ గా వైజాగ్ లో తన మల్టిప్లెక్స్ ఓపెనింగ్ లో ఐకాన్ స్టార్ మాట్లాడుతూ తానే స్వయంగా రాకా పై అప్డేట్ అందించారు. ప్రస్తుతం తాను ముంబైలో జరుగుతున్న రాకా షూట్ నుంచే వచ్చానని, ఇలా తన థియేటర్ ఓపెనింగ్ ఉంది అంటే షూట్ మధ్యలో ఆపి చిత్ర యూనిట్ ని అడిగి ఈ ఒక్కరోజు వచ్చినట్టుగా బన్నీ తెలిపాడు.అంతే కాకుండా ఇలా వచ్చి మళ్ళీ వెంటనే షూట్ లో పాల్గొనాలని ఓ క్లారిటీ ఇచ్చారు. సో బన్నీ పై సన్నివేశాలే ఇప్పుడు ముంబైలో చిత్రీకరణ చేస్తున్నారని ఓ క్లారిటీ ఫ్యాన్స్ కి ప్రస్తుతానికి వచ్చింది. ఇక ఈ చిత్రానికి సాయి అభ్యంకార్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే సన్ పిక్చర్స్ నిర్మాణం వహిస్తున్నారు.

## స్పెషల్ ఫోటోతో మహేష్ బాబుకి బర్తడే విషెస్ చెప్పిన ప్రియాంక చోప్రా!

ఇకపోతే ప్రియాంక పంచుకున్న ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరు చాలా క్యాజువల్ లుక్ లో ఫోన్ చూస్తూ పంచుకున్న ఈ ఫోటో సోషల్ మీడియాలో విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఆగస్టు 9న సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు కావడంతో ఈ సందర్భంగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ పంచుకున్న పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం మహేష్ బాబుతో కలిసి వారణాసి సినిమా షూటింగ్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అయితే నేడు మహేష్ బాబు పుట్టినరోజు కావడంతో షూటింగ్లో తీసుకున్న ఒక స్పెషల్ ఫోటోతో ప్రియాంక చోప్రా మహేష్ బాబుకి బర్తడే విషెస్ తెలియజేసింది. ఇద్దరూ సాధారణ లుక్ లో షూటింగ్ స్పాట్ లో కూర్చుని ఉన్న స్పెషల్ ఫోటోని షేర్ చేస్తూ.." హ్యాపీ బర్తడే దీశివి.. వారణాసితో అల్టిమేట్ అడ్వెంచర్ కొనసాగిద్దాం" అంటూ ట్వీట్ చేశారు. ఇక ఈ సినిమాలో విలన్ రోల్ చేస్తున్న పృథ్వీరాజ్ కూడా హ్యాపీ బర్తడే బ్రదర్ అంటూ విషెస్ తెలియజేయగా.. అటు పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్ లు కూడా అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా మహేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకపోతే ప్రియాంక పంచుకున్న ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరు చాలా క్యాజువల్ లుక్ లో ఫోన్ చూస్తూ పంచుకున్న ఈ ఫోటో సోషల్ మీడియాలో విపరీతంగా ఆకట్టుకుంటుంది. వారణాసి సినిమా విషయానికి వస్తే.. ప్రముఖ డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా మందాకిని అనే పవర్ఫుల్ పాత్ర పోషిస్తూ ఉండగా మహేష్ బాబు రుద్రా



అనే పాత్ర పోషిస్తున్నారు.మరొకవైపు మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా దిగ్గజ దర్శకుడు రాజమౌళి కూడా మహేష్ బాబు రుద్ర పాత్రకు సంబంధించిన ఫోటోని షేర్ చేస్తూ స్పెషల్ విషెస్ తెలియజేశారు. " రుద్ర తన కంటే చాలా పెద్ద లక్ష్యాన్ని నెరవేర్చడానికే పుట్టాడు. తాను కోరుకోని విధిని ఇప్పుడు మోస్తున్నాడు. అతను చమత్కారి. సున్నితమైన మనసున్న వాడు.. అదే సమయంలో అత్యంత శక్తిమంతుడు కూడా" అంటూ రాజమౌళి తన హీరో పాత్రను వివరించారు. అంతేకాదు రుద్ర పాత్రలో మహేష్ బాబు నటన గురించి కూడా రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ఎవరైనా సరే శక్తివంతమైన పాత్రను పోషించగలరు. కానీ అదే సమయంలో శక్తిమంతంగా, సున్నితంగా కనిపించగలిగే వారు చాలా తక్కువ మంది మాత్రమే ఉంటారు" అంటూ హీరో పై ప్రశంసలు కురిపిస్తూ పంచుకున్న పోస్టర్ కూడా సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఏది ఏమైనా ఆగస్టు 9న మహేష్ బాబు పుట్టినరోజు కావడంతో పెద్ద ఎత్తున ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555